విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 23, డిసెంబరు - 2024 | 8 పేజీలు

డీహెచ్‌పీఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : దళిత హక్కుల పోరాట సమితి జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డీహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు హాజరయ్యారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో వైయస్సార్ కడప జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, ఈ జనరల్ బాడీ సమావేశంలో వైయస్సార్ కడప జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపీగా చేసి ప్రకటించడం జరిగిందని దళిత హక్కులపోరాట సమితి నూతనంగా ఎన్నికైన కడప జిల్లా ప్రధాన కార్యదర్శి కానగలమునెయ్య మీడియా సమావేశంలో నేడు

2

పునరావాస ప్యాకేజీ కోసం కృషి : మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసా ప్యాకేజీ కోసం జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డిలతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసితులకు న్యాయం చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. గండికోట ప్రాజెక్టు పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడంతో ఎలాంటి అభివృద్ధి జరగలేదని దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడిందని మండిపడ్డారు. 2014-19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టులకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సుమారు 12400కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. ఆ తర్వాత 2019-24మధ్య కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేవలం 2వేల కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల జగన్‌మోహన్ రెడ్డికి నీటి పారుదల శాఖపై ఉన్న నిర్లక్ష్యాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 95శాతం రిజర్వాయర్‌లను నీటితో నింపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా పలువురు నిర్వాసితులు ముంపు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆయన వారితో ఇచ్చిన మాట ప్రకారం రూ.10లక్షల పునరావాసా ప్యాకేజీ ఇవ్వకుండా జగన్‌మోహన్ రెడ్డి నిర్వాసితులను నట్టేట ముంచారని ఇదేనా జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. జగన్ మాట తప్పను మడమ తిప్పను అని ఊదరగొట్టు ఉపన్యాసాలే తప్ప అతను మాట తప్పడానికి ఇది

2

కేతు పేరు మీద సన్నపురెడ్డికి అవార్డు ఒక మేలు కలయిక -మేడిపల్లి రవికుమార్

మార్క్సిస్టు దృక్పథంతో పల్లె జీవితాలను కథనం చేసిన కేతు-ఆర్.శశికళ

సన్నపురెడ్డికి కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థచే కేతు స్మారక అవార్డు ప్రదానం

విశాలాంధ్ర కడప జిల్లా బ్యూరో : కేతు విశ్వనాథరెడ్డి పేరు మీద సన్నపురెడ్డికి అవార్డు ఇవ్వడం మేలుకలయిక వంటిదని, ఇద్దరి మధ్య ఒక తరం అంతరం ఉన్నా, ఆ అంతరాన్ని పూర్తి చేసుకుంటూ సాహిత్యం సృజిస్తున్నవాడు సన్నపురెడ్డి అని సాహిత్య విమర్శకులు ప్రొ.మేడిపల్లి రవికుమార్ ఉద్ఘాటించారు. స్థానిక సిపిబ్రౌన్ గ్రంధాలయంలో కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'కేతు స్మారక జీవన సాఫల్య పురస్కార సభ ఆదివారం జరిగింది. సంస్థ వ్యస్థాపక అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి, వారి సతీమణి దుర్గాకుమారి, ముఖ్య అతిథి డిఆర్‌వో విశ్వేశ్వరనాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును కథా నవలా రచయిత సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డికి బహూకరించారు. ఈ సభలో ప్రధాన వక్త మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ కథ కథానికి మధ్య తేడా అర్థం కావాలి. అప్పుడే ఈ కాలపు కథ అర్థం అవుతుందన్నారు. కథ మెలకులు నిద్దుర పుచ్చేది కథ అయితే జాగృతం చేసేది కథానిక అవుతుందని స్పష్టం చేశారు. అట్టా చూసినపుడు సన్నపురెడ్డి రాసింది కథానికలు. ప్రపంచాన్ని ప్రేమించాలంటే చాలా వదులుకోవాల్సి ఉంటుంది. మనలో కులహంకారాన్ని మతాహంకారాన్ని వదులుకోవాలన్నారు. సన్నపురెడ్డి కథలు ఇదే చెబుతుందన్నారు. చనుబాలు కథ ఈ కులాహంకారాన్ని కూలగొట్టే కథ. మనషి లోని సంఘర్షణను చిత్రించాలంటే గొప్ప మనసు కావాలి. ఆ మనసు సన్నపు రెడ్డికి ఉంది కాబట్టే గొప్ప సాహిత్యం రాశాడు. కథానిక నిర్మించడంలో సన్నపురెడ్డి గొప్ప పనితనం చూపారు. ఒక్క పదం ఒక్క వాక్యం కూడా వృధాగా ఉండదు. అంత గొప్ప శిల్పం అతనిది. ఎవరి గురించి చెబుతున్నాడో ఆ జీవితం పదాల్లో కనబడుతూ ఉంటుంది. కథల్లో పాత్రలను సన్నపురెడ్డి రూపకల్పన చేయడు. అలా రూపకల్పన చేస్తే అది మంచి కథల కోవలోకి రాదు. కథలో మెసెజ్ పాత్రల స్వభావాల ద్వారా చెబుతాడు. మనస్తత్వ రీత్యా కూడా ఇతని కథలు ప్రత్యేకమైనవి. మానసిక స్థితిని రూపుదిద్దుకునేందుకు భౌతిక పరిస్థితులు ఎలా మారుస్తాయో చెబుతాడు. అక్షరాలకి ఉన్న శక్తి ఏమిటో చెప్పడానికి సన్నపురెడ్డి సాహిత్యం ఒక ఉదాహరణ. ఈయన కథలు చదువుతున్నట్టుగా గాక చూస్తున్నట్టుగా ఉంటుంది. ఇలా రాయాలంటే గొప్ప పరిణితి కావాలని సాహితీ విమర్శకులు మేడిపల్లి రవికుమార్ అన్నారు.ఈ సభలో కథారచయిత శశికళ మాట్లాడుతూ కేతు

2

తమలపాకు రైతు జీవితానికి భరోసా ఏదీ.?

- ప్రజల నోరు పండినా.. రైతు జేబు నిండని వైనం
- వారి బతుకులు ఎప్పుడు పండేనో
- ప్రభుత్వం ఆదుకోవాలి..చేయూత నివ్వాలి

విశాలాంధ్ర- చెన్నూరు : చెన్నూరులో తమలపాకు రైతుల జీవితాలు ఎప్పుడు పండుతాయోనని ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు విలాసవంతమైన జీవితాలు అనుభవించిన కుటుంబాలు, నేడు అప్పులపాలై దుర్భర స్థితి అనుభవిస్తున్నాయి. వారి బతుకులు ఎప్పుడు పండుతాయోనని, ప్రభుత్వం ఎప్పుడు ఆదుకుంటుందో తమపై కరుణ చూపుతోందనని ఎదురుచూస్తున్నారు.

మానవ జీవితంలో వివాహది శుభకార్యములతో పాటు పలు శుభప్రదమైన వాటికి తాము సంతోషంగా ఉన్నామనేందుకు చిహ్నంగా తాంబూలం రూపంలో నోరులు పండింపజేసే తమలపాకు రైతులు బతుకులు ఎప్పుడు పండేనా అని ఎదురుచూపులతోనే జీవితం సాగిస్తున్నారు. చెన్నూరు మండలం ఓ 30 సంవత్సరాల క్రితం తమలపాకు పంటలకు ప్రసిద్ధి.దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలకు చెన్నూరు నుంచి తమలపాకులను సరఫరా అయ్యేవి.కాలక్రమేణ తమలపాకు పంటకు తెగులు సోకడంతో ఓ మోస్తారు రైతులు తప్ప, సన్నా చిన్నకారు రైతులు పంటను పండించేందుకు సాహసం చేయలేకపోతున్నారు. ఎందుకంటే ఎకరాకు పంట చేతికి వచ్చే సమయానికి దాదాపు 2 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. వాతావరణం అనుకూలించి అన్ని సక్రమంగా ఉంటే రైతు పంటపండు తుందే తప్ప ఒకవేళ తెగులు సోకిన, వర్షాలు ఎక్కువైనా, తుఫాన్లు తాకిడి ఉన్న రైతు పరిస్థితి అప్పులు పాలై జీవితం ఆగమ్య గోచరంగామారుతుంది. రైతు అదృష్టం మేరకు ఇవన్నీ సక్రమంగా ఉన్నా అనుకోని పరిస్థితుల్లో ధరలు లేకపోతే అప్పులతో బ్రతుకు బండి సాగించాల్సిందే .వంద సంవత్సరాలచరిత్ర ఉన్న తమలపాకు పంటలను ఒకప్పుడు మండలంలో వందలాది ఎకరాల్లో సాగు చేసి తమలపాకు రైతులు దర్జాగా బ్రతికేవారు. దీంతో పాటు పరోక్షంగా, ప్రత్యక్షంగా వందలాది కూలీలకు బ్రతుకుతెరువు ఇచ్చేవారు. తెగుళ్ల మొహంమారి ఏమని సోకిందో అప్పటినుంచి రైతులు, కూలీల జీవితాల్లో మబ్బులు అలముకున్నాయి. చాలామంది రైతులు వారి ఇదే పంటను ప్రతి ఏడాది సాగు చేసి జూదంలాగా వ్యవహారం సాగిస్తున్నారు.గెలిచేది కొందరైతే ఓడేది ఎక్కువమంది. వారి జీవితాలు కోల్పోతున్నారు. ఒకప్పుడు ప్రతిరోజు 10 లారీల సరుకు దేశంలోని ముంబాయి,చెన్నై,హైదరాబాదు,నాగపూర్,అమరావతి,బెంగళూరు తదితర ప్రాంతాలకు సరఫరా చేసేవారు. అటువంటి పరిస్థితుల నుంచి ప్రస్తుతం ఒక లారీ సరుకు కే పరిమితం కావాల్సి వస్తుంది.ఒకప్పుడు చెన్నూరులో భూములు గల రైతులు, భూస్వాములు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వెళ్లేందుకు ఇష్టపడేవారు కాదు. ఎందుకంటే ఎకరా సొంతభూమి ఉన్నా కూడా అతను రారాజే. ఎక్కడికి ఏ ఉద్యోగానికి వెళ్లకుండా సొంత ఊళ్లోనే విలాసవంతమైన జీవితం గడిపేవారు. ప్రస్తుతం అది తెగులతో పరిస్థితులు తలకిందులై ఎక్కడ

2

మాధవరంలో తుపాకీ కాల్పుల కలకలం - ఒకరు మృతి ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి నియోజకవర్గం కాటిమాయకుంట గ్రామం నుంచి మాధవరం వెళుతున్న రమణ(30) హనుమంతు(45) వ్యక్తులపై ఆది వారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు తుపా కితో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో హనుమంతు మరణించగా రమణ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. కాల్పుల్లో రమణకు కడుపు వద్ద రెండు చోట్ల, హనుమంతుకు కడుపు వద్ద ఒకచోట తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వీరు ఇరువురు పాత సామా న్లు వెంట్రుకల వ్యాపారం చేసేవారు. వీరు ఉదయం 5.30 గంటల సమయంలో కాటిమాయకుంట గ్రామం నుంచి మాధవరం వైపు వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. గాయపడిన ఇరువురిలో హనుమంతు అక్కడే పడిపోగా రమణ మాత్రం తాము నివసించే గుడిసెల వద్దకు పరుగెత్తుకెళ్ళారు. గుడిసెల్లో ఉన్నవారికి కాల్పులు విషయం తెలుపగా వారు హనుమంతు

2

తమలపాకు రైతు జీవితానికి భరోసా ఏదీ.?

(మొదటి పేజీ తరువాయి)

ఏ చిన్న ఉద్యోగం ఉన్న దొరికినా సరే ఊరు వదిలి వెళ్లేందుకు రైతులు, కూలీలు సిద్ధ మవుతు న్నారు. ఎందుకంటే ప్రస్తుత సౌక ర్యవంతమైన జీవితాలను అను భవించేందుకు సిద్ధమైనా నేటి యువతను చదివించేందుకు బతుకుదెరువు కోసం లక్షల్లో ఖర్చు చేయాల్చేయాల్సి వస్తుంది. కానీ తమలపాకు పంట పండిస్తే అది ఎటూ సరిపోక అప్పులపాలవుతున్నారు. ఒకప్పుడు ఎవరైనా చెన్నూరు మండలానికి అమ్మాయిలని ఇచ్చి వివాహం చేసేందుకు భలే ఉత్సాహం చూపించేవారు ,అది కాస్త నేడు దూరమవు తున్నది.ఎన్నో ఏళ్లుగా తమలపాకులు పంట పండించేందుకు అలవాటు పడిన రైతులు దశాబ్ద కాలం తర్వాత మెల్లమెల్లగా పూలతోటలు ఆరుతడి పంటలు వైపు మొగ్గుచూపి కొంత మేరకు జీవితాలను సరిదిద్దుకోగలుగుతున్నారు. ఇక కూలీలతో తమలపాకు తోటలో పనిచేసే వారు పనులు లేకపోవడంతో ఆటో డ్రైవర్లుగా, పెయింటర్లుగా, వర్కర్లుగా పలు రకాల పనులు చేసే ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు .ఇదే తరహా లో కొనసాగితే మరో దశాబ్ద కాలంలో ఒకప్పుడు చెన్నూరులో తమలపాకు పంట పండించే వారు ఉండేవారట అని చెప్పుకునే రోజులు రాక తప్పదు.ఇప్పటికైనా ప్రభుత్వం తమలపాకు రైతులను దృష్టిలో ఉంచుకొని రైతు జీవితాలను మెరుగుపరి చేందుకు కొన్ని రకాల పథకాలను తీసుకురావాలని రైతులు కోరుకుంటున్నారు.అలాగే తమలపాకు పంటలకు, రైతులకు ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు.

ప్రభుత్వం చేయూతనందించాలి

ఈ సంవత్సరం ఐదున్నర ఎకరా తమలపాకు పంటను పెట్టడం జరిగింది. ఎకరాకు 3లక్షలు పైగా ఖర్చువుతుంది. కానీ పంట చేతికి వచ్చే సమయంలో ఏదో ఒక ప్రకృతి వైపరీత్యాలతో నష్టం వస్తూనే ఉందని కానీ మేము మాత్రం తమలపాకును వేయకుండా ఉండలేము.అది మాకు అలవాటుగా మారింది. ప్రభుత్వం మాకు చేయూతనం దించాలి.

జి.మధుసూదన్‌రెడ్డి, తమలపాకు రైతు చెన్నూరు

కేతు పేరు మీద సన్నపురెడ్డికి అవార్డు ఒక మేలు కలయిక -మేడిపల్లి రవికుమార్

(మొదటి పేజీ తరువాయి)

విశ్వనాథ రెడ్డి మార్క్సిస్ట్ దృక్పథంతో సామాన్యజనుల, పల్లె జనుల జీవితాలను కథలుచేశారన్నారు. సృజనాత్మకత సాహిత్యం వెంట వెంటనే రాయడం కుదరదు కొన్ని అనువాదాలు కూడా చేయాలి అని తనకు కేతు సలహా ఇచ్చారన్నారు. అధ్యయనం నా మనసు మేధస్సు రెక్కలిచ్చాయి అని మాక్సిం గోర్కి.'లిటరేచర్ ఈస్ నథింగ్ బట్ రిజర్వాయర్' అన్నారనీ, కేతు సాహిత్యం అంథటిదని ఆమె అన్నారు. 'గ్రామాల పేర్లు' పరిశోధనకు ఆయన వెయ్యి పల్లెలను తిరగడం గొప్ప విషయమన్నారు. ఆయన బతి కిన కాలం అంతా గొప్ప సంచనలనాల కాలమన్నారు. జనజీవితాలలోని ఆ సంక్షో భాలను ఆయన తన రచనలలో రికార్డు చేశారన్నారు. ప్రపంచీకరణ నుండి, ఆర్థిక సరళీకరణల నుండి ఆయన పల్లె జీవితాలను చూశారన్నారు. మొదటి కథే కథల గురిం చి రాశాడు. దయ్యాలు జొన్నలు కోయడం మనుషులు కోల్పుతున్న మానవత్వం గురించి ఈయన కథలు రాశాడు. మార్పు, సానుభూతి, గడ్డి, నమ్ముకున్న నేల, పని మంతురాలు కథలను గూర్చి వివరించారామె. ఆయన మహిళా పక్షపాతి అని చెబుతూ ఈ కోణంలో మహిళల వెతలను ఇరవై కథలుగా రాశారన్నారు.రెండు నవలలు రాశారనీ, వీటిలో కూడా ప్రజాస్వామిక విలువలను ప్రస్తుతించారున్నారు. ఈ పురస్కార సభలో ముఖ్య అతిథి డి.ఆర్.వో. విశ్వేశ్వరనాయుడు థనకు అలపర్తి పిచ్చయ్య చౌదరితో వంన్న ఆనుబంధాన్ని పంచుకున్నారు. పురస్కారాన్ని అందుకున్న సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి తనకు కేతు విశ్వనాథరెడ్డితో వున్న సాహిత్య వ్యక్తిగత అనుబంధాన్ని పంచుకున్నారు. థన పల్లే తనకు కథలను యిచ్చిందనీ, తనతో కథలు రాయించిందనీ అన్నారు.ఇంకా ఈ సభలో వక్తలు, వైవీయు పాలకమండలి సభ్యులు మూల మల్లి కార్జున రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ బొల్లు కృష్ణమూర్తి ప్రసంగించారు.అలపర్తి పిచ్చయ్య చౌదరి తమ సంస్థ సేవల గురించి క్లుప్తంగా చెప్పారు.సన్నపురెడ్డికి అందిం చిన ఫులస్కార కార్యక్రమంలో కేతు కుమారులు శశికాంత్, కథారచయిత పాలగిరి విశ్వప్రసాద్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస ప్యాకేజీ కోసం కృషి : మంత్రి నిమ్మల రామానాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యక్ష ఉదాహరణ అని వివరించారు.ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి మాట్లాడుతూ గండికోట నిర్వాసితుల సమస్యలు సీఎందృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి సోదరుడు శివనారాయణ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీఓ సాయి శ్రీ, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాధవరంలో తుపాకీ కాల్పుల కలకలం

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరకెళ్ళి చికిత్స నిమిత్తం ఆటో పిలిచి ఆసుపత్రికి తరలించారు. ఎందుకు వీరిపై కాల్పులు జరపాల్సి వచ్చింది. కాల్పులు జరిపిన వ్యక్తికి తుపాకి ఎలా వచ్చింది తదితర కోణాలలో రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్‌లు ముమ్మరంగా విచారణ చేపట్టారు. కాల్పులు జరిపి ఇద్దరిని గాయపరిచిన సంఘటన పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ అనుచరుల ద్వారా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుని అడిగి పూర్తి సమాచారం తెలుసుకున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తులను ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఎస్పీని ఆదేశించారు. తుపాకితో పాల్పుల సంఘటనలో మరణించిన హనుమంతు గాయపడిన రమణ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

మున్సిపాలిటీ.! అధ్వానం.!!

అసంపూర్తిగా జాతీయ రహదారి పనులు

15 ఏళ్లుగా పూర్తికాని ఓటర్ రింగ్ రోడ్డు

గుంతల మయంగా సిమెంట్ రోడ్లు

ఆక్రమణలో డ్రైనేజీ కాలువలు

ఇది రాయచోటి గ్రేడ్ వన్ మున్సిపాలిటీ దుస్థితి

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి గ్రేడ్ వన్ మున్సిపాలిటీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారయింది. రాయచోటి మున్సిపాలిటీ లోని 34 వార్డుల్లో ఏ వార్డుకు ఏ వీదికి వెళ్లి చూసినా సిమెంట్ రోడ్లన్నీ ధ్వంసమై గుంతల మయంగా మారిపోయాయి. డ్రైనేజీ కాలువలు అయితే చెప్పనవసరం లేదు. ప్రతి ప్రధాన రహదారితో పాటు ప్రతి సందులోనూ డ్రైనేజీ కాలువలన్నీ పూర్తిస్థాయిలో ఆక్రమణలకు గురయ్యాయి. ప్రతి ఒక్కరూ డ్రైనేజీలపై దర్జాగా నిర్మాణాలు చేపట్టి వాహనాలు వెళ్లేందుకు కూడా ఇబ్బంది కలిగే విధంగా వీధులను తయారు చేస్తుంటే మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. గత పది ఏళ్లుగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. అదే స్థాయిలో జనాభా పెరుగుతున్న ఆమేరకు మౌలిక వసతులు లేవని చెప్పవచ్చు. ఆ పన్ను ఈ పన్ను అంటూ ప్రజలను ముక్కు పిండి వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో ఎందుకు చూపడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు వెలుగల్లు నీటిని ప్యూరిఫై చేసేందుకు మున్సిపల్ అధికారులు ప్రతినెల లక్షల్లో ఖర్చు చేస్తున్న ఆ నీళ్లు పట్టణ ప్రజలు తాగేందుకు ఏమాత్రం ఉపయోగపడకపోవడం పలువరిని ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. వర్షం వచ్చిందంటే డ్రైనేజీలు నిండిపోయి మురుగునీరు అంత రోడ్లపై పారుతుంటుంది. ఇప్పటికే 20 దపాలకు పైగా మున్సిపల్ అజెండాలో తీర్మానాలు చేసిన ఇంతవరకు కొత్తపేట రోడ్డు విస్తరణకు నోసుకోలేదు ఫలితంగా ప్రతిరోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు వాహనాలతో కొత్తపేట రోడ్డు అత్యంత రద్దీగా మారి గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. అలాగే పట్టణంలోని మదనపల్లి రోడ్డులోని కృష్ణాపురం ఆర్సి నుంచి వెళ్లే రోడ్డు వరదలకు కోతకు గురై గుంతల మయంగా మారడంతో ఆ దారిలో ప్రయాణం అంటేనే వాహనదారులు హడలిపోతున్నారు.

అసంపూర్తిగా రింగ్ రోడ్డు పనులు

రాయచోటి పట్టణంలో సుమారు పదహారేళ్ల క్రితం 120 అడుగుల వెడల్పుతో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు ప్రారంభమయ్యాయి. నేటికీ ఈ పనులు పూర్తి కాలేదు. ఈ పనుల విషయంలో అటు ఎన్ హెచ్ అధికారులు ఇటు మున్సిపల్ అధికారులు రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ చెక్పోస్ట్ నుంచి నేతాజీ సర్కిల్ వరకు 120 అడుగుల వెడల్పుతో జాతీయ రహదారి పనులు చేపట్టిన అధికారులు అక్కడ నుంచి తానా పెట్రోల్ బంక్ మాసాపేటకు వెళ్ళేటప్పటికి 70 అడుగులకు కుదించక పోయింది. అంతేకాకుండా పార్కుల అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లవచ్చుతున్నాయి.

దోమలు విజృంభన ప్రబలుతున్న వ్యాధులు

రాయచోటి పట్టణంలో మురుగునీరు సక్రమంగా డ్రైనేజీల వెంట ప్రవహించకపోవడంతో దోమలు విజృంభించి వ్యాధులు ప్రబలుతున్నాయి. రాయచోటిలో కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. దీంతో పాటు వింత వ్యాధితో కుక్కలు పట్టణంలోని పలు ప్రాంతాలలో మృత్యువాత పడుతుండడంతో పట్టణ ప్రజలు దుర్వాసన భరించలేకపోతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టణంలోని అన్ని వార్డులతోపాటు లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువల్లో డిటిటి స్ప్రే చేయడం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి పారిశుద్ధ చర్యలను చేపట్టాల్సిన అవసరం ఉంది.

మౌలిక వసతులు లేకుండానే పన్నులు వసూళు

రాయచోటి పట్టణంలో లోతట్టు ప్రాంతంలో పరిసర ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే ఊరి బయట నిర్మాణాలకు చాలావరకు మున్సిపాలిటీ అప్రూవల్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే రాయచోటి పట్టణంలో అలాంటివి జరగడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాల కోసం మున్సిపాలిటీకి అప్రూవల్‌కి వెళ్తే 1,50,000 నుంచి రెండు లక్షల వరకు కట్టించుకుంటున్నారు. రాయచోటి మున్సిపాలిటీ కంటే గ్రామపంచాయతీనే నయం ఇళ్ల నిర్మాణాలు అప్రూవలకు లక్షల కడుతున్న మున్సిపాలిటీ విధించే పన్నులు చెల్లిస్తున్న ఇక్కడ మౌలిక సదుపాయాలు ఏమీ లేవని ప్రజలు విమర్శిస్తున్నారు.

మౌలిక వసతులు కల్పిస్తున్నాం - మున్సిపల్ కమిషనర్

రాయచోటి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. సీజనల్ వ్యాధుల నివారణ కోసం పలు రకాల చర్యలు చేపట్టాం ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నాం. రాయచోటి మున్సిపాలిటీ సర్వహంగా సుందరంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ చెప్పారు.

డీహెచ్‌పీఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

డీహెచ్‌పీఎస్ కడప జిల్లా నూతన కార్యవర్గాన్ని వెల్లడించారు. వైయస్సార్ కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నాగ దాసరి ఇమ్మానియేల్. కానగల మునెయ్య. ఎన్నికయ్యారు. అలాగే డిహెచ్‌పిఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ గా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పడిగే వెంకటరమణ. సహాయ కార్యదర్శిలుగా పాలంపల్లి చంద్రగుప్త నాగేశ్వరరావు మాకి పోగు ప్రసాదు. యేసు రత్నం. గోవిందు ఉపాధ్యక్షులుగా పెంచలయ్య మిడుతూరు ప్రసాదు, సిరిగెళ్ల ప్రసాదు, విజయ్ కుమారి, ఓబులేసు, కోశాధికారిగా కృపావతి 32 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం దళితుల సమస్యల పైన రాజి లేని పోరాటాలు చేస్తామని సంఘం అభివృద్ధికి పాటుపడతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి కే మునెయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమ పథకాలు అన్నిటినీ పునరుద్ధరించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. నిరుపేద దళితులకు రెండు ఎకరాల సాగు భూమి భూ పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో దళిత కాలనీలలో మౌలిక వసతులను ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ద్వారా రోడ్లు కాలువలు స్మశానాలు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఎన్నికల ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంటు పల్లెల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి హామీ నిలబెట్టుకోవాలని వారు కోరారు. జిల్లాలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యల పైన దళిత హక్కుల పోరాట సమితి దళితుల కోసం ముందుండి పోరాడుతుందని వారు తెలిపారు ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావుకి సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్రకి. జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈశ్వరి మాత ధార్మిక భవనం ప్రారంభం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి జగన్మాత ఈశ్వరి దేవి ఆలయం లో నందు ధార్మిక నూతన భవనాన్ని ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వామి దంపతులతో భవనాన్ని ప్రారంభించారు. ఈ భవనాన్ని భక్తులకు వినియోగించుకునే విధంగా పోయాక ఉంటుం దని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి రామానుజన్

విశాలాంధ్ర-నందలూరు: ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన గణిత మేధావులలో ఒకరు శ్రీనివాస రామానుజన్ అని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి తెలిపారు. ఆదివారం శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిష్కారం కాని ఎన్నో గణిత సమస్యలకు పరిష్కారం చూపిన గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్ అని పేర్కొన్నారు. పాఠ్యాంశాలలో అన్నిటికంటే గణితం రారాజు అని గణితంలో పట్టు ఉంటే మిగిలిన ఏ పాఠ్యాంశంలోనైనా రాణించ వచ్చునని గణితం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యా యులు అపర్ణ ,గీత, రాధిక, ధనుంజయమ్మ, ఏటీపీ రాజ్యలక్ష్మి, నర్స్ కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఒక పార్టీ గుర్తు మీద గెలిచి పార్టీ మారడం సరికాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి తెలుగుదేశం పార్టీలో చేరడం సరికాదని వైఎస్సార్సీపీ నాయ కురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, మహిళ నాయకురా లు అన్నారు. ఆదివారం నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలో స్థానం కల్పించి కార్పొరేటర్లు గా గుర్తించి మిమ్మల్ని కార్పొరేటర్ ను చేస్తే పార్టీని మారి తెలుగుదేశం పార్టీలో చేరడం సరికాదు అన్నారు. చల్ల రాజశేఖర్ ఎంతోమంది రాజశేఖర్ సీటు ఇవ్వద్దు అన్నప్పటికీ పార్టీ గుర్తించి మిమ్మలను కార్పొరేటర్ గా చేసేందుకు మేమెంతో కృషి చేశామని వారు తెలిపారు. అధికారం ఎక్కడుంటే అక్కడ ఉండాలనుకునేవారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మీకు గుర్తింపునిచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, చైతన్య, కృష్ణవేణి, సునీత రెడ్డి, మరియులు తదితరులు పాల్గొన్నారు.

24న రెవిన్యూ సదస్సు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అదేశాల మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నదియా దేవి అధ్వర్యంలో తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ పర్యవేక్షణలో 24 వ తారీఖున మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గంగు రాజుపోడు గ్రామ సచివాల యం వద్ద రెవిన్యూ సదస్సు జరుగు తుందని విఆర్ఓ రఘుపతి, విఆర్ఏ నాగరాజు గంగురాజుపోడు గ్రామ పంచాయతీ పరిధిలో దండోరా వేయించి విస్తృతంగా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ స్థానిక ప్రజలు రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పెషలాఫీసర్ మూరముట్ల నాగభూషణం,తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్,ఆర్ఐ లక్ష్మీదేవి తదితరులు పాల్గొంటారన్నారు.

వినియోగదారుల వారోత్సవాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ఆంధ్రప్రదే శ్ కన్స్యూమర్ అండ్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తరపున బ్రహ్మం గారి మఠం మండలం కేంద్ర పరిధిలో లోని ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్, గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్ లో విద్యార్థులకు, విద్యార్థి దశ నిర్దిష్ట నుంచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినియోగదారుల పరిరక్షణ, వినియోగదారుల హక్కుల, విద్యార్థి యొక్క క్రమశిక్షణ బద్ధమైనటువంటి హక్కులను తెలియజే స్తూ అవగాహనా సదస్సు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి, శ్రీనివాసులు, రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ చిరంజీవి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, ఏ ధర్మ, కె అనిల్ కుమార్, కడప డిస్టిక్ ప్రెసిడెంట్, చాట్ల తిరు పాలయ్య, అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు జాతీయ వినియోగ దారుల వారో త్సవాలపై అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్స్యూమర్ అండ్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ పోటెక్షన్ ఫోరం రాష్ట్రఅధ్యక్షులు గొల్లపల్లి, శ్రీనివాసు లు, మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉండాలని విద్యార్థుల హక్కులను సద్వినియోగం చేసుకోవాలని హక్కుల గురించి వారికి వివరించారు. రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ చిరంజీవి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, ఏ ధర్మ, కె అనిల్ కుమార్, కడప డిస్టిక్ ప్రెసిడెంట్, చాట్ల తిరుపాలయ్య, అంబేద్కర్ ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం అవసరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్వచ్ఛంద సేవగా పనిచేస్తూ ఎంతోమందికి ఆదరణగా నిలుస్తున్న దాదాస్ రవి చేస్తున్న సేవలు ఆనందం కలిగిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైనారిటీ నాయకుడూ వీఎస్ అమీర్ బాబు టీడీపీ జిల్లా అధికార ప్రతినిది ఆమూరి బాల దాసు లు ఆదివారం నగరంలోని ఉక్కాయపల్లి లోని పిఎం రవికుమార్ నిర్వహిస్తున్న దళిత వర్గాల అభివృద్ధి సంఘం ,(దాదాస్)నందు జరుగుతున్న అడిక్షు . సెంటర్. మహిళాస్వయం ఉపాది .వయోవృద్ధులు .సంరక్షణ. ఎఫ్ ఎమ్ రేడియో సెంటర్ మాంకిభాత్ . మొదలగు పథకాలు పరిశీలించి ఈ పథకాలు ఆనందాన్ని కలిగించాయని పిఎం రవి కుమార్ కడపలో అమలు చేయడం గొప్ప విషయని అన్నారు . ఈ సేవలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మరింత తోడ్పాటు అందించేందు నావంతు కృషి చేస్తామని తెలిపారు.

బుడ్డ శనగ రైతులను వెంటనే ఆదుకోండి..

విశాలాంధ్ర - పులివెందుల : ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న కంది రైతులు ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డిలు .డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది లో కూడా పులివెందుల నియోజకవర్గ పరిధిలో కంది పంట విస్తారంగా సాగు చేశారని కార్తీకమాసం మొదులుకొని ఇప్పటివరకు చిరుజల్లులుతో మరోవైపు మబ్బులు వెంటాడాయని తెలిపారు. వీటి ప్రభావం వల్ల కంది పంట పూర్తిగా దిగుబడి తుడిచిపెట్టుకుపోయిందన్నారు.కనీసం పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి లో శనగ బుడ్డ రైతుల కు కష్టకాలం రావడం హృదయ విధానకరమన్నారు. అటు ఖరీఫ్ ఇటు రవి రెండు సీజన్ లు రైతులను నిరాశకు గురి చేశాయన్నారు. తదుపరి పంట సాగు చేయాలంటే రైతు చేతిలో చిల్లి గవ్వ కూడా లేదన్నారు. ప్రస్తుత రైతన్నల పరిస్థితి చూస్తే అగమ్య గోచరంగా ఉందన్నారు. కంది రైతులకు పరిస్థితి తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని వారు వెల్లడించారు. దెబ్బతిన్న ప్రతి కంది రైతును ఆర్థికపరంగా ప్రభుత్వం ఆదుకోవడంతోపాటు పంట రుణాలు రిషెడ్యూల్ చేయడమా లేదా మరోసారి వడ్డీ లేని రుణాలు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎస్.దస్తగిర్ సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్‌షైన్ హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంత మైంది. స్థానిక మౌళానా ఆజాద్ వీధిలోని సన్‌షైన్ హాస్పిటల్‌లో డాక్టర్ కె.మహమ్మద్ ఇర్ఫాన్, డాక్టర్ ఎస్.నజ్మా బీజాన్‌లు వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి బి.పి, షుగర్, థైరాయిడ్, ఉబ్బసము, నరాల బలహీనత, దగ్గు, టీబీ, అస్తమా, గ్యాస్ ట్రబుల్ వంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 165మంది పాల్గొన్నట్లు డాక్టర్ కె.మహమ్మద్ ఇర్ఫాన్ తెలిపారు.

కేసి కెనాల్ బ్యాలెన్స్ అప్రోచ్ రోడ్డును త్వరగా పూర్తి చేస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేసి కెనాల్ బ్యాలెన్స్ అప్రోచ్ రోడ్డును త్వరగా పూర్తి చేస్తామని మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబులు ఆదివారం కార్పొరేటర్ తో కలిసి పరిశీలించిన నగరం లోని ఆయేషా స్కూల్ వెనకనున్న దేవుని కడప నుండి ఇంటర్నేషనల్ కళ్యాణమండపం వరకు ఉన్న అప్రోచ్ రోడ్డు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాన్ భాష,కార్పొరేటర్లు చాక్లెట్ గౌస్, అలీ అక్బర్, షంషేర్, మహ్మద్ రఫీ, బసవరాజు, మక్బూల్ మహమ్మద్ షఫీ నాయకులు దాసరి శివ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జమీల్,పవర్ అల్తాఫ్, ఇబ్రహీం మియా, హాఫీజ్ హైటెక్, హుసేన్, ఫయాజ్, ఆరిఫ్, గులాం గౌస్, సమీర్, మున్నా, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - బద్వేలు : నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ చేపట్టిన .అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ వాహనాలకు పత్రాలు సరిగా లేని వాహనాలకు, త్రిబుల్ రైడింగ్ మొబైల్ మాట్లాడుతూ వాహనాల నడుపుతున్న వాహన దారులకు జరిమానా విధించారు ఎస్సై వాహనాలు తోలేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని, హెల్మెట్ ధరించాలని వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలని రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపకూడదని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు సహకరించాలని వాహనాల తనిఖీలో వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చిన ఎస్సై సత్యనారాయణ గారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరసింహ హెూంగార్డు ప్రకాష్, గురవయ్య పాల్గొన్నారు.

26న గంగమ్మ జాతర వేలం పాట

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి దేవస్థానం నందు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు జరగబోవు గంగమ్మ జాతరకు సంబంధించి తలనీలాలు, కొబ్బరికాయలు, టోల్‌గేట్ విడుదల ప్రతి ఆదివారం ఏడాది పాటు ఆలయం ముందు కొబ్బరికాయలు, పూలదండలకు సంబంధించిన వేలం పాట కూడా భక్తుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. ఈ వేలంపాట స్థానిక గంగమ్మ తల్లి దేవస్థానం నందు నిర్వహిస్తామని వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా 50 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనవలెను. వేలంపాట ముగిసిన వెంటనే దక్కించుకున్న అర్థం డబ్బులు వెంటనే చెల్లించవలెను. మిగిలిన డబ్బులు పది రోజుల్లోపు చెల్లించాలని ఆయన తెలిపారు.

చారిత్రక కట్టడాల పరిరక్షణకు చర్యలు

సిద్ధవటం కోటను సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర-సిద్ధవటం : చారిత్రక కట్టడాలను పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక సంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం జిల్లా పర్యటనలో భాగంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరువ శ్రీధర్, పర్యాటక అధికారులతో కలిసి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సిద్ధవటం కోటను సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ఉమ్మడి కడప జిల్లా జనసేన నేత అతికారి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి గజమాల వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, చారిత్రక వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రెండో శతాబ్దం నాటి మట్లి రాజులు నిర్మించిన అద్భుతమైన సిద్దవటం కోట లోని శివాలయం మసీదు, పరిశీలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారాలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం పిపిపి మోడల్‌లో ఇన్వెస్టర్ల తో ఇటీవలే సమావేశం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సిద్ధవటం కోట చుట్టూ ఉన్న దేవాలయాలను పరిరక్షించి వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సఫారీ,బోటింగ్, రెస్టారెంట్, సర్క్యూట్ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సిద్ధవటం కోటలోని శిథిలావస్థకు చేరుకున్న వాటికి మరమ్మతులు చేపడతామని తెలిపారు. అలాగే ఇక్కడికి వచ్చే పర్యాటకులు బస చేసి ఇక్కడి ప్రాంతాలను సందర్శించుకునే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తోందని అన్నారు. జిల్లాలోని గండికోటకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సహకారం అందించిందని అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా సహకారాన్ని తీసుకొని ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, వెల్నెస్ టూరిజం లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం తీసుకున్నస్తామని అన్నారు.. జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వాటిని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఫారెస్ట్ చెక్ పోస్ట్ మాచుపల్లి వంతెన పై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. సిద్ధవటం మండలంలోని పలు సమస్యలపై మంత్రి దృష్టికి అతికారికృష్ణ తీసుకెళ్లారు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముందుగా సిద్దవటం కోటలో కాలినడకన పలు ప్రదేశాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ అధికారులు, కూటమి నేతలు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లాలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించేం దుకు కార్యచరణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం కడప నగరపాలక సంస్థలో జిల్లా స్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ, రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని, చట్టపరమైన, న్యాయపరమైన మార్గాల ద్వారా ముందుకు సాగాలని తీర్మానించామన్నారు. ప్రస్తుత బాడీ ప్రెసిడెంట్ బి. బాబు మోసస్ కొత్త బాడీ ఏర్పాటయ్యే వరకు తన పదవిలో కొనసాగుతారని తీర్మానించామన్నారు. ఈ సమా వేశంలో జనరల్ సెక్రటరీ ప్రభాకర్, ట్రెజరర్ గుర్రప్ప, రాష్ట్ర నాయకులు రాజన్న, ఎన్. రమణయ్య, యం. శోభన్ బాబు, పురుషోత్తం రావు, జయపాల్, బి.వి.వి. ఫణీంద్ర, సుబ్బరాయుడు, కొండయ్య, పవన్ కుమార్, శివమణి, బి.సుబ్రహ్మణ్యం,పెంచలయ్య, పాల్గొన్నారు.

ఉచిత కృత్రిమ కాలు, చేయి అమరిక కార్యక్రమంలో పాల్గొన్న ఆసం రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ కాలు, చేయి అమరిక కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామి రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర్లు పేటలోని సరస్వతి విద్య మందిరం ప్రాంగణంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మరియు కడప జిల్లాలోని పలు ప్రాంతాలలో శారీరకంగా కాలు, చేతులు పోగొట్టుకొని ఇబ్బందులు పడుతున్న పలు వురిని గుర్తించి నేడు వారి సంస్థ ఆధ్వర్యంలో పలువురి దాతల సహకారంతో కాలు, చేతులు అమర్చే కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామి రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఇంతటి గొప్ప కార్యాలకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషకర విషయమన్నారు. ఈ సంస్థ దాదాపు 125ప్రాంతాలలో విశేష సేవ కార్యక్ర మాలు చేయడం ఎంతో గొప్ప విశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాంతీయ అధ్యక్షులు కళావతి, విజయలక్ష్మి, సన్నుతి శ్రీను, దాతలు శేగిరెడ్డి గంగిరెడ్డి, సంస్థ సభ్యులు, పలువురు దాతలు పాల్గొన్నారు.

పైప్ లైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - పులివెందుల : నక్కల పల్లి లో పైప్ లైన్ లీకేజీ పనులను మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ పరిశీలించారు. పులివెందుల ప్రజల అవసరాలు దాహార్తి తీర్చే నక్కలపల్లి స్టోరేజ్ ట్యాంక్ ప్రధాన పైప్ లైన్ లో లీకేజీ ఏర్పడి నీటి సరఫరా కు గత కొంతకాలంగా అంతరాయం కలగడం తో రెండు రోజుల నుంచి నిరంతరాయంగా పనులు జరుగుతున్నాయని శనివారా నికె పూర్తి అయిన పైప్ లైన్ లో మళ్ళీ సమస్య తలెత్తడం తో ఆదివారం పనులు జరుగుతున్న ప్రదేశాన్ని దగ్గర ఉండి పరిశీలించి పూర్తి చేయించడం జరిగింది, రేపటి నుంచి యధావిధి గా ప్రజలకు త్రాగు నీటి సరఫరా జరుగుతుందని ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు కూడా పోతాయని తెలియచేశారు. సమస్య పునరావృతం కాకుండా పనులు నాణ్యంగామున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిష రాముడు దగ్గర ఉండి పనులు చేయించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు పార్నపల్లి కిషోర్, ఖాదర్, మున్సిపల్ శాఖఇంజినీర్ లు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మలకు ఘనస్వాగతం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఘన స్వాగతం పలికారు ఆదివారం జమ్మలమడుగు నియోజకవర్గంలో గండికోట ప్రాజెక్టు ను సందర్శించడానికి విచ్చేసిన వచ్చిన ఆయనకు జమ్మలమడుగు రైల్వే స్టేషన్ లో స్వాగతం పలికి ఆహ్వానించారు. గండికోటలో రోప్ వే పరిశీలనలో ఎన్డీఏ కూటమి శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి గండికోట లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే గండికోట ప్రాజెక్ట్ ను పరిశీలించి సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు గండికోట లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలో మహిళ గాయాలు

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లి మండ లం నారాయణరెడ్డి పల్లె పంచాయతీ ఎర్రగుంట్లలో ఆదివారం ఇంటి ముందు చెత్త విషయములో జరిగిన ఘర్షణలు గురుగింజ కుంట సుశీలకు తల బలమైన గాయమైంది. బి.నాగయ్య, నాగమణి వెంక టేశ్వర్లు, రాళ్లతో కట్టెతో దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన స్థలము లో చెత్త ఎందుకు వేస్తున్నారని సుశీల ప్రశ్నించడంతో తమ భార్యపై దాడి చేసినట్టు సుశీల భర్త జి.వెంకటరమణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నా రు. చికిత్స నిమిత్తమై సుశీలను రిమ్స్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హై స్కూల్ ప్లస్ లను జడ్పీ జూనియర్ కళాశాలలుగా మార్చాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :హై స్కూల్ ప్లస్ లను జడ్పీ జూనియర్ కళాశాలలు గా మార్పు చేయాలని ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సుబ్బరాజు యాదవ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేస్తూ మెరుగైన విద్యను బోధిస్తూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడే విధంగా బోధన సాగించాలన్నారు. ఉపాధ్యాయులు బోధన సాగిస్తూనే హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పిఆర్సి అమలు అయ్యేంతవరకు 35 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్నారు. ఈ సమావేశంలో ఎస్ టి ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఎస్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాసులు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ నరేష్, జిల్లా కార్యదర్శి లు అబ్దుల్ సలాం, శ్రీరాములు ,ఆలమూరు ప్రసాద్, మదన్ రెడ్డి, చంద్రశేఖర్, నాగరాజు, జొన్నాడ శ్రీనివాసులు, కిష్టఫర్ జాన్, పుల్లన్న సార్, శివ, రవిశంకర్ మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో రెండో విడత శిక్షణ ఇస్తాం

విశాలాంధ్ర-కడప వైవీయూ : జ్ఞానంతో పాటు శారీరక మానసిక వికాసం ఆత్మస్థైర్యం గల యువత తయారు కావాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయ వసతి గృహాల విద్యార్థినిలకు క్యాంపస్ లో తైక్వాండో వారం రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఉపకులపతి హాజరై మాట్లాడారు. సంక్రాంతి తర్వాత విద్యార్థినిలకు రెండో విడత శిక్షణను కూడా ఇవ్వనున్నామని ప్రకటించారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యతను అవసరమైన సందర్భంలో ధైర్యంగా ఉపయోగించు కోవాలన్నారు. పీజీ కళాశాల ప్రధానాచార్యులు, హాస్టళ్ల చీఫ్ వార్డెన్ ప్రొ.ఎస్.రఘునాథ రెడ్డి నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ చదువులు సాగించాలని దేశానికి విలువైన వనరు మారాలన్నారు. ధైర్యవంతులైన అమ్మాయిలు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ముందుకెళ్లగలుగుతున్నారని పలువురి గురించి ఉదాహరించారు. మీ అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం ఎంతో చేయనుందన్నారు. వారం రోజులపాటు రెండు పూటలా శిక్షణ ఇచ్చిన శిక్షణ నిపుణులు నాగూర్ బాబును అభినందించారు.తైక్వాండో శిక్షణ నిపుణులు నాగూర్ బాబు మాట్లాడుతూ చేసే పనిని ఒక యజ్ఞం లా భావించాలని, శ్రద్ధ, ఓర్పు, సహనం జీవితంలో భాగం కావాలన్నారు. ఆపదను అవలీలగా ఎదుర్కొనే తక్షణ ఆలోచన కలిగేలా మైండ్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వేమన పద్యాలను నేర్చుకోవాలని,108 సార్లు వల్లే వేస్తే ఏది కూడా మర్చిపోవడం జరగదు అన్నారు. బాలికల పట్ల విశ్వవిద్యాలయం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. వ్యాయామ విద్య క్రీడల శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ధైర్యం చొరవ కలిగిన అమ్మాయిలే అన్ని రంగాల్లో రాణిస్తారని ఆ దిశగా మానసిక మార్పు తెచ్చుకోవాలన్నారు. సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరిస్తూ వాటిని అనుసరించాలని తెలిపారు. ప్రతిరోజు శరీరానికి వ్యాయామం అత్యవశ్యకమని గుర్తు చేశారు. అనంతరం శిక్షణా నిపుణులు నాగూర్ బాబును విశ్వవిద్యాలయం తరఫున సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్ఐ

విశాలాంధ్ర- అట్లూరు: ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తద్వారా క్షేమంగా ఇంటికి చేరవచ్చునని అట్లూరు ఎస్సై రామకృష్ణ అన్నారు. ఆదివారం పత్రికా విలేకరులతో ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ వాహన చోదకులు వాహనలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి లైసెన్స్ ఉండి సరైన పత్రాలు ఉన్నవాహనాలను నడపాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనం నడపడం వలన కొంతవరకైనా ప్రాణాలు కాపాడుకోవచ్చు నన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయిలో వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం, వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. వివిధ పాఠశాల లను పెద్ద మొత్తంలో విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ పోటీలలో ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కోసం " అనే అంశంపై, తెలుగు మీడియం విద్యార్థుల కోసం "వినియోగదారుల న్యాయ పాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం" అనే అంశంపై వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు.విజేతలు వ్యాసరచన పోటీలు:తెలుగు మీడియం: ఎం. శిరీష (కేజీబీవి, రామాపురం)ఇంగ్లీష్ మీడియం: వి. నిఖితారెడ్డి (జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు, రాయచోటి)వక్తృత్వ పోటీలు:తెలుగు మీడియం: జిల్లా పరిషత్ హై స్కూల్, మాసాపేట, రాయచోటిఇంగ్లీష్ మీడియం: కే. మహమ్మద్ అనస్ఈ పోటీల్లో జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు డైట్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ, వినియోగదారుల హక్కుల అవగాహన అవసరాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి గౌరవం తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, వైసిరెడ్డప్పరెడ్డి, శ్రీదేవి, అసదుల్లా ,నాగరాజు, రెడ్డయ్య, నాగేశ్వరరావు జడ్జీలుగా వ్యవహరించడం జరిగింది.

మంత్రిని సత్కరించిన కుప్పాల

విశాలాంధ్ర–సిద్దవటం : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, నేటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు, ఆదివారం కడపలో పర్యటించారు.ఈ సందర్భంగా ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పర్యాటక రంగానికి పెద్దపేట వేస్తున్నారని అందులో భాగంగా సిద్దవటం కోట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించడం శుభపరిణామం అని గత ప్రభుత్వంలో పర్యాటక రంగంపై ఎటువంటి అభివృద్ధి లేదన్నారు.

తిరుపతి గంగమ్మ తల్లి ఆలయం ప్రారంభం

విశాలాంధ్ర -టి సుండుపల్లె: మండల పరిధిలోని గుండ్లపల్లె పంచాయతీలోని నూతనంగా తిరుపతి గంగమ్మ తల్లి ఆలయాన్ని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు, మండల అధ్యక్షుడు కల్లెరెడ్డప్ప మండల నాయకులు శివరామనాయుడు గ్రామస్తులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన నవ్యాంధ్రప్రదేశ్ ను మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లు ప్రతిక్షణం రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తున్నారని రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలవాలని సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పరుగులు పెట్టిస్తున్నారని, అలాగే ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో ఉన్నారని రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం మళ్లీ మళ్లీ అధికారంలో ఉండాలని రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని తిరుపతి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు హోమాలు చేసి గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా రాష్ట్ర ప్రజల పైన ఉండాలని ఆకాంక్షించారు, అనంతరం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజును గ్రామలు ఆయనకి మంగళ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లె రెడ్డప్ప, జనార్ధన్,శివరాం నాయుడు,మండల కార్యదర్శి ప్రసాద్ రాజు.మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,హరిప్రసాద్ నాయుడు,జగదీశ్ నాయుడు, గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ కొని వివాహితుడు మృతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని రాజ్ కన్వెన్షన్ జింజర్ సమీపంలో 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాఘవరాజు పురం హరిజనవాడకు చెందిన పయనం వరుణ్ అక్కడికక్కడే మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎపిఎండిసి లో ఔట్ సోర్సింగ్ కాంటాక్ట్ కింద పనిచేసి కుటుంబాన్ని పోషిస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వం వరుణ్ ను ఎపిఎండిసి పనిలో నుంచి తొలగించడంతో ఆరోజు నుంచి ఆందోళన చెందుతు నర్సరీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చారు. ఆదివారం లారీ ఢీకొని మృతి చెందారు. భర్త మృతితో భార్య అపురూప నాకు దిక్కెవరు అంటూ భోరున కన్నీరు మున్నీరుగా విలపించింది. చూపరులను కలిచివేసింది, రాఘవరాజు పురం హరిజనవాడలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. హైదరాబాద్ సిటి పరిధిలోని బాలానగర్ నుండి జిజె18 ఎవి 8605 నెంబర్ గల గుజరాత్ కు చెందిన లారీ వంటపాత్రలు క్లీన్ చేసే సబ్బుల ఫౌడర్ ను మద్రాసు తీసుకువెళుతున్న సమయంలో సరిగ్గా రాజ్ కన్వెన్షన్ సమీపంలోకి రాగానే, రాఘవరాజుపురం హరిజనవాడకు చెందిన పయనం వరుణ్ (29)మోటర్ బైక్ పై కోడూరు కు వచ్చి చికెన్ తీసుకుని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో రాజ్ కన్వెన్షన్ సమీపంలో జాతీయ రహదారిపై ఆవులు అడ్డదిడ్డంగా ఉండడంతో ఆవులను తప్పించే ప్రయత్నంలో లారీ వచ్చి వరుణ్ ను ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డు ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే సిఐ హెమసుందర్ రావు అద్వర్యంలో ఎస్ఐ నవీన్ బాబు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహా న్ని కోడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ పుష్పరాజ్ పాత్రికేయులకు తెలిపారు. పోస్టుమార్టం కొరకు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ ను పంపించారు.

షటిల్ బ్యాడ్మింటన్ విజేత కానిస్టేబుల్ వర్మ

విశాలాంధ్ర–నందలూరు : విజయవాడలోని ఎస్ఎల్వీ అమరావతి గ్రాండ్ ఇండోర్ స్టేడియం నందు జరిగిన సౌత్ ఇండియా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నందు స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాఘవేంద్ర వర్మ విజేతగా నిలిచాడు. టిడిపి సీనియర్ నాయకులు అశోక్ గజపతిరాజు నుం డి వర్మ ట్రోఫీ, చెక్కును అందుకున్నారు. దీంతో స్థానిక క్రీడాకారులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

బలిజ సంక్షేమానికి పెద్ద పీట వెయ్యాలి

మంత్రి దుర్గేష్ ను కోరిన ఎస్వీ రమణ



విశాలాంధ్ర -రాజంపేట: రాయలసీమ వ్యాప్తంగా వెనుకబడిన బలిజ సంక్షేమానికి పెద్ద పీట వెయ్యాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను గీతాంజలి విద్యా సంస్థలు అధినేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీ రమణ, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు అతికారి కృష్ణ కోరారు. ఆదివారం కడప రైల్వే స్టేషన్లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో రాయలసీమ వ్యాప్తంగా ఉన్నటువంటి బలిజల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాజకీయంగా ఎదిగేందుకు బలిజలకు పెద్ద పీట వేయాలని కోరారు. వెనుకబడిన వారు ఆర్థికంగా ఎదిగేందుకు భరోసా కల్పించాలన్నారు. అనంతరం రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా రాజంపేట టిడిపి ఇన్చార్జి గా సుగవాసి బాలసుబ్రమణ్యం ను కొనసాగించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. టిడిపి సభ్యత్వ నమోదులో కూడా రాష్ట్రంలో రాజంపేట అగ్రస్థానంలో నిలిచిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో చల్లా సుధాకర్ బాబు, అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ యువ నాయకులు అబ్బిగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర -రాయచోటి: శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని రాజంపేట లోని అన్నమాచార్య యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ వంటి గొప్ప మేధావుల అడుగు జాడలలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ డిపార్ట్ మెంట్ వారు ఆబ్జక్టివ్ టెస్టు ఇన్ మ్యాథమాటిక్ నిర్వహించారు. ఈ పోటీలో ఎం ఇంద్రసేనా రెడ్డి, సిఎస్ఈ (ఏఐఎంఎల్) మొదటి బహుమతిని, జి వెంకట సాయి భాను ప్రకాష్, సిఎస్ఈ (ఏఐఎంఎల్) ద్వితీయ బహుమతిని, కె రుచిత, సిఎస్ఈ తృతీయ బహుమతిని గెలుపొందారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. అనంతరం విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ప్రాముఖ్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, హెచ్.అండ్.ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, గణిత అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు ప్రభుత్వం బాదుడు ప్రభుత్వం

విశాలాంధ్ర–వేంపల్లి : చంద్ర బాబు ప్రభుత్వం బాదుడు ప్రభుత్వం గా,వీర బాదుడు ప్రభుత్వం గా తయారయింది. అధికారం లోకి వచ్చిన 6 నెలల్లోనే ప్రజలను అనేక విధాలుగా బాదడం ప్రారంభించింది. సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై రు 15,485 కోట్ల అదనపు భారం మోపింది.జనవరి 1 వ తేదీ నుంచి గ్రామాలు,పట్టణాలు, నగరాలలో భూములు, నివాస,వాణిజ్య భవనాలు,అపార్ట్ మెంట్లు, ప్లాట్లపై దాదాపు 20 శాతం రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు భారం మోపబో తోంది. పట్టణాలు,నగరాలలో మంచినీటి సరఫరా మీద యూజర్ చార్జీల భారం త్వరలో మోపబోతోంది. 5 శాతానికి మించి జీఎస్టీ స్లాబులో వున్న వస్తువుల రవాణాపై 1 శాతం వరద సెస్ విధించాలని రాష్ట్ర ప్రభుత్వం నిన్న రాజస్థాన్ లో జరిగిన జీఎస్టీ 55 వ కౌన్సిల్ సమావేశం లో ప్రతిపాదించింది. ఈ విధంగా ప్రజల మీద బాదుడు కార్యక్రమం ప్రారంభించింది బాబు ప్రభుత్వం. రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి రామానాయుడు ఆదివారం గండికోట ప్రాజెక్టును సందర్శించడం హర్షణీయమన్నారు.గండికోట రిజర్వాయర్ క్రింద కొండాపురం, ముద్దనూరు మండలాల్లో 22 గ్రామాలు ముంపునకు గురి అయ్యాయి.ఇంకా కొంతమందికి నష్ట పరిహారం అందలేదు.వీరికి త్వరగా నష్ట పరిహారం అందేటట్లు చూడాలి. జిల్లాలో వామి కొండ సాగర్,సర్వరాయ సాగర్ తదితర ప్రాజెక్టుల క్రింద ఉప కాలువలు, పంట కాలువలు లేని కారణంగా ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు.దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన ఆదివారం గుండ్ల చెరువు, కొర్లకుంట,తలముడిపి, పూలుకుంట గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా గాలి వీడు మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటికే రెండు కోట్ల యాభై లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు పూర్తయ్యాయని,త్వరలోనే మరో మూడు కోట్ల రూపాయలు సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీటి సమస్యను నివారించడానికి మంచినీటి బోర్లు వేయిస్తున్నామని తెలిపారు. గాలివీడు మండలంలో మంచినీటి సమస్య తీర్చడానికి ప్రతి గ్రామంలో బోర్లు వేయడంతో పాటు పైప్ లైన్లు నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. డ్రైనేజీ,రోడ్స్ వంటి అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పూలుకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్‌లు ఫరీద్ బాషా,జగన్నాథ రెడ్డి, మహమ్మద్ రఫీ,గీదర ఈశ్వరరెడ్డి,టీడీపి నాయకులు నాగేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, రెడ్డెప్పరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు, నిరాశ్రయులకు అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లి : కడప జిల్లా వేంపల్లి టౌన్ పరిధిలో చలికాలం దృష్టిలో ఉంచుకొని రాత్రి ఆర్టీసీ బస్టాండు, సాయి బాబా గుడి, పులివెందుల రోడ్డు, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ రైతు మార్కెట్, గండి క్షేత్రం వద్ద నిద్రిస్తున్న యాచకులకు, నిరాశ్రయులకు, అభాగ్యులకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి దుప్పట్లను ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ రూరల్ ఆర్గనైజేషన్ అవేర్నెస్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ నాగన్న బి ఎన్ ఆర్ టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.. ట్రస్ట్ చైర్మన్ జూటురు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో నాణ్యమైన దుప్పట్లు 20 మందికి పంపిణీ చెయ్యగలిగినాము అన్నారు. యువకులు ప్రతి ఒక్కరు మానవత్వంతో ముందుకొచ్చి పేదలకు సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సునీల్, గ్రామపంచాయతీ లైన్మెన్ ప్రసాదు, వేముల ప్రజా భూమి రిపోర్టర్ శివాంజీనేయూలు పాల్గొన్నారు.

బలిజ ప్రతినిధుల ఆత్మీయ సమావేశానికి తరలిన బలిజ సంఘం ప్రతినిధులు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ఈరోజు కడపలో మేడా కళ్యాణమండపంలో జరగబోయే బలిజ కాపు తెలగా ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సమావేశం విజయవంతం చేయడానికి బద్వేల్ నుండి బలిజ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కలిసి ఐకమత్యంతో బయలుదేరడం జరిగింది దీనిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో కాపు భవనాన్ని నిర్మించుకోవడానికి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా వారిని కోరడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొంకుల వెంకటరమణ, ఉపాధ్యక్షులు పెరుగు వెంకటయ్య, కార్యనిర్వక అధ్యక్షులు హనుమంత బాల నరసింహులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా. కొంకుల రాంబాబు, చిన్న తూము చైర్మన్ కొర్రపాటి సురేంద్ర, పెద్ద తుము వైస్ చైర్మన్ డివి వెంకటేశ్వర్లు, పెద్ది సుధాకర్, నానబాల వెంకటేశ్వర్లు, బలిజ సేవా సంఘం సభ్యులు తదుపరులు పాల్గొన్నారు.

అమలుకాని ప్లాస్టిక్ నిషేధం.?

ఇష్టారాజ్యంగా ప్లాస్టిక్ పరిశ్రమల ఏర్పాటు

పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం..

లోపిస్తున్న పర్యావరణ స్పృహ

పట్టించుకోని యంత్రాంగం..పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-సుండుపల్లి : అన్నమయ్య జిల్లా సుండుపల్లెలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్‌వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి.ఒక వైపు పర్యావరణానికి, మరో వైపు ప్రజలకు హాని కలిగించే ప్లాస్టిక్‌ను పూర్తిగా ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వ నిషేధం ఉన్నా. అధికారులు ఆ దిశగా పట్టించుకోకపోవడంతో గుట్టుచప్పుడు కాకుండా తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లను తయారీ చేస్తున్నారు. వ్యాపారులు యథేచ్ఛగా విక్రయిస్తున్నారు.విచ్చలవిడిగా తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్ల వాడకం రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. అనేక ప్రాంతాల్లో వ్యాపారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ పాలిథిన్ కవర్లను విక్రయిస్తున్నారు. వినియోగదారులకు అందజేస్తున్నారు. గతంలో ఒకటి, రెండు సార్లు ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వ్యాపార సంస్థలపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి జరిమానా విధించారు. అప్పట్లో కొంత తగ్గుముఖం పట్టినా..ఆ తర్వాత అధికారులు పట్టించుకోకపోవడంతో తిరిగి తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయింది.వినియోగంపై అధికారులు చర్యలు తీసుకోవాలి ప్లాస్టిక్ కవర్లపైనిషేధం ఉన్నా కూడా తక్కువ మందం తయారీ చేసే ప్లాస్టిక్ కంపెనీలపై, వ్యాపార సంస్థలపై మున్సిపాలిటీ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఎక్కడ చూసినా తక్కువ మందం గల పాలిథిన్ కవర్లు దర్శనమిస్తున్నాయి. నార సంచులు, పేపర్ బ్యాగులు వంటివి భూమిలో సునాయసంగా కరిగిపోతాయి. ప్లాస్టిక్ కరిగిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుంది. పర్యావరణానికి హాని కలుగుతుంది.అధికారులు ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు తీసుకోవాలి.

వృద్ధాశ్రమంలోని వెంకటరెడ్డి కనిపించలేదంటూ ఫిర్యాదు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఉంటున్న నాగూరు వెంకటరెడ్డి (70) రిటైర్డ్ లెక్చరర్ 18 వ తేదీ నుండి కనబడడం లేదని అతని భార్య దుగ్గసాని వెంకటలక్ష్మి ఆదివారం ఉదయం రామాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనికి మతిస్థిమితం సరిగా లేక టాబ్లెట్స్ వాడుతూ ఉంటాడని అతను ఆచూకీ తెలిసినవారు రామాపురం ఎస్ఐ పోలీస్ స్టేషన్‌కు తెలపాలని ఆయన కోరారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతున్న చర్చి

విశాలాంధ్ర-రామాపురం : క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతున్న రామాపురం మండలం పరిధిలోని ఆర్ సి ఎం చర్చి క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతుంది. మండలంలోని ఆర్.సి. యం చర్చితో పాటు గ్రామాలలో ఉండే చర్చీలు కూడా ప్రార్థనలకు. భజనలకు. అనుకూలంగా విద్యుత్ దీపాలతో రంగు రంగుల తో అలంకరించారు.ఈ ఆర్.సి.యం చర్చిలో పాఠశాల ఆర్సీఎం చర్చి విశాలంగా ఉండడంతో పలు రకాల ప్రభుత్వ కార్యాలయం సంబంధించిన సమావేశాలకు గ్రామీణ జిల్లా జోనల్ స్థాయి క్రీడలకు చర్చిని వినియోగించుకుంటారు. దీంతో ఆర్ సి యం చర్చి బహుళ ప్రయోజనకరంగా ఉండడంతో విశేష ఆధారంగా పొందుతుంది. ఆదివారం నుంచి ప్రభు భక్తులు ప్రార్థనలు.భజనలు. నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బాల యేసు సంబంధించిన ఏర్పాటు చేశారు. 40వ జాతీయ రహదారిలోని మండల కేంద్రంలోని ఉంది.

బిజివేముల వీరారెడ్డి కాలనీనీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రవికుమార్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధపటం రోడ్డు నోబుల్ స్కూల్ సమీపంలో బిజీ వేముల వీరారెడ్డి పేరుతో బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కొని రెడ్డి రవికుమార్ రెడ్డిల చేతుల మీదుగా బిజివేముల వీరారెడ్డి కాలనీకి శంకుస్థాపన చేశారు... ఈ కార్యక్రమానికి కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దివంగత బిజివేముల వీరారెడ్డి పాలనలో వారు చేసిన అభివృద్ధి పనులకు గాను గుర్తుగా ఆ కాలనీవాసులు బిజీ వేముల వీరారెడ్డి పేరు పెట్టడం ఎంతో హర్షించరాదగ్గ విషయమని వారు పేర్కొన్నారు.

చంద్రబాబుతోనే సుస్థిరాభివృద్ధి

విశాలాంధ్ర-గాలివీడు: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలో సుస్థిరాభివృద్ధి సాధ్యమని పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి,ఎమ్మెల్యే మాధవిలు పేర్కొన్నారు.ఆదివారం కొర్లకుంట గ్రామంలో టిడిపి నాయకుడు సుధాకర్ రెడ్డి గృహ ప్రవేశ వేడుకల్లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైనదని ప్రస్తుతం సిఎం సారథ్యంలో రాష్ట్రం ఇప్పుడిపుడే ఆర్థిక పరిపుష్టిని సాధించడం జరుగుతోందని అన్నారు.సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయడం ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేనక,మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి,మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి,మాజీ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి,టీడీపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

రేపు అమిత్ షా వ్యాఖ్యలపై బీఎస్పీ నిరసన

విశాలాంధ్ర - బద్వేలు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కాళ్ళు మొక్కి క్షమాపణలు అడగాలని అల్ భారతదేశ ప్రతి పౌరునికి క్షమాపణ చెప్పాలి పదవి నుండి తొలగించాలి అని బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ పీర్ డిమాండ్ చేశారు బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బేహేన్ జి మాయావతి ఆదేశాల మేరకు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి,కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు, ఆర్జే మల్లికల్ ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పిలుపుమేరకు కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప, అధ్యక్షులు జయరాం మంగళవారం ఉదయం 9:30 గంటలకు బద్వేల్ నెల్లూరు రోడ్డు స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమంకు హాజరవుతున్నారనీకావున అంబేద్కరిస్టులు, మేధావులు, విద్యావంతులు, అభ్యుదయవాదులు, బహుజనసమాజ్ పార్టీ మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరై నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాను.

ఎల్ఎమ్ కాంపౌండ్‌లో క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర - ముద్దనూరు : క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ మైనుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చ్ లో రెవరెండ్ పాస్టర్ జెడి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు బైబిల్ క్విజ్ నిర్వహించారు. పిల్లలు,మహిళలు ఉత్సాహంగా కోలాటం, ఆట, పాటలతో అలరించారు.ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అబ్రహాం, ఏసుదాసు, జయన్న,రమేష్,చంద్ర, యువకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన

వసతి గృహాల మరమ్మత్తులకు రూ. 13.39కోట్లు

విశాలాంధ్ర- పీలేరు :అన్న మయ్య జిల్లాలోని వసతి గృహాల మరమ్మత్తులకు రూ 13.39 కోట్లు నిధులు మంజూరు అయినట్లు సోష ల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రకాష్ చెప్పారు.డివిఎంసి సభ్యులు పాలకుంట శ్రీని వాసులు, బోదే శావలి శనివారం ఎస్ సి బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న అవస్థలపై సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రకాష్ దృష్టికి తీసు కెళ్లారు. ఆది వారం సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రకాష్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు బోధ షావలి తో కలిసి మదనపల్లె రోడ్డులోని ఎస్సి బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతొ విద్యార్థులు ఏకాగ్రత తొ చదవాలని సూచించారు. పీలేరు నియోజకవర్గంలోని 12 ఎస్సీ హాస్టల్స్ కు నాలుగు కోట్ల 90 లక్షలు మంజూరైనట్లు అందులో భాగంగా ఎస్సీ బాలికల వసతి గృహంకు 34 లక్షలు మంజూరైనట్లు, అదేవిధంగా ఎస్సీ బాలికల హాస్టల్స్ కు 57 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో రెండు హాస్టళ్లల్లో డార్మెంటరీ, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు మరమ్మతులు పనులు త్వరలో చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు.త్వరలో విద్యార్థులకు మొటివేట్ క్లాసులను జిల్లావ్యాప్తంగా గా ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో , వసతి గృహాల సంక్షేమ అధికారులు రమాదేవి,మాధవి కుసుమ కుమారీలు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువ నీటితో నీటి దుర్వాసనతో ఇబ్బందులు

విశాలాంధ్ర -కలికిరి : స్థానిక మండల కేంద్రంలో క్రాస్ రోడ్ మదనపల్లి రోడ్డు పక్కన తిరుమల హొటల్ దగ్గర డ్రైనేజీ కాలువ నీరు రోడ్డుపైకి వచ్చి క్రాస్ రోడ్డు స్టేట్ స్టేట్ బ్యాంక్ వరకు డ్రైనేజీ నీరు ప్రవహిస్తూ ఉంది . ఈ డ్రైనేజీ నీటి దుర్వాసనతో అక్కడున్నటువంటి రొమాంటిక్ హోటల్, ఇతర కుటుంబల వారు ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ డ్రైనేజీ కాలువ నీరు రోడ్డుపై వస్తూ ఉన్న ఈ దుర్వాసనను చాలామంది ప్రజలు గమనిస్తూ ఉన్న సంబంధంతో అధికారులు మాత్రమే ఇంతవరకు పట్టించు కోలేదు చాలామంది ప్రజలు ఈ డ్రైనేజీ నీటిని తొక్కుకుంటూ స్వీప్షాల్లోకి ,రొమాంటిక్ హొటల్ లోకి, లేదా వారి కుటుంబాలు లలోకి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. చాలా అసహ్యించుకుంటూ ఉన్నారు. మరి సంబంధిత అధికారులు ఈ రోడ్డుపై వస్తున్న డ్రైనేజీ నీటిని చూస్తూ ఎందుకు ఊరికే ఉంటున్నారో లేక చూసి ఇచ్చినట్టు వెళుతున్నారు ఆలోచించదగ్గ విషయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయమై స్పందించి ఈ రోడ్డుపై వస్తుందని డ్రైనేజీ నీటిని తొలగించి బయట వెలుపల కు రాకుండా తగిన చర్యలు తీసుకునే విధంగా ముందుకు వెళ్లాలని ప్రజలందరూ కోరుచున్నారు.

ఘనంగా ప్రారంభమైన ఈశ్వరి దేవి, ఆరాధన గురుపూజ మహోత్సవం



విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం :కాలజ్ఞాన విరచితులైన జగదుర్గ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు ధర్మపత్ని గోవిందమాంబ మహాదేవి దివ్య అనుగ్రహముతోవారి కుమారుల లైన రాజ్య గోవింద స్వాముల ధర్మపత్తిని శ్రీమాతా గిరియంబ దంపతులకు జసమమమ జేష్ట పుత్రికగ జన్మించిన పరమేశ్వరి స్వరూపిణి యోగ నిష్ట గరిష్టిణి జగన్మాత యనిఖ్యాతిగాంచిన ఈశ్వరి మహాదేవి గురుపూజ ఆరాధన మహొత్సవాలు 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరుగు ఆరాధన మహొత్సవాలను అంగరంగ వైభవంగా ఆలయ మఠాధిపతులు వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో నిర్ణయిస్తారు. అందులో భాగంగానే ఈశ్వరి మహాదేవి పవిత్రమైన మార్గశిర బహుళ నవమి నాడు జీవ సమాధి యోగ నిష్ట వహించిన దివ్య సన్నిధియగు235వ గురు పూజ మహొత్సవము ఘనంగా ఏర్పాట్లు చేశారు భక్తులకు ప్రత్యేక చలో పందిళ్లు ప్రత్యేక దర్శనాలు ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణ అధికారి జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో అమ్మవారి ఆరాధన ఏర్పాట్లను చేశారు. 22వ తేదీన ఆదివారం మార్గ శిరబహుళ సప్తమి ఉదయం తెల్లజాము నుండి సుప్రభాత సేవలు, పంచామృతా అభిషేకము కుంకుమార్చనలు మధ్యాహ్నం, నైవేద్యము నీరాజనం తీర్థప్రసాద్వినియోగం సాయంకాలం సూక్త పారాయణ ము అభిషేకము, కుంకుమార్చన, రాత్రికీ కలశోత్సవం, కలశస్థాపన, నైవేద్యము నీరాజనం తీర్థప్రసాద్వినియోగం 23 తేదీన కలశోత్సవము, సోమవారం మార్గ శిరబహుళ అష్టమి సుప్రభాత సేవలు, పంచామృతా అభిషేకం, సహస్రనామ కుంకుమార్చన అశ్వవాహన ఉత్సవం మధ్యాహ్నం నైవేద్యం, నీరాజనం తీర్థప్రసాద్వినియోగం సాయంకాలం సూక్త పారాయణము అభిషేకము కుంకుమార్చన, రాత్రికీ నైవేద్యము నీరాజనం, తీర్థప్రసాద్వినియోగం ఆరాధన గురుపూజ మహోత్సవాలకు సందర్భంగా అల్పాహారం వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆలయ కమిటీ ఆత్మకూరు నెల్లూరు జిల్లా సంగీత విభావరి అన్నమా ఆచార్యులు ప్రాజెక్టు కళా కారుల తిరుమల తిరుపతి దేవస్థానం రాత్రికి హంస వాహనం ఉత్సవాల ఉభయ దాతలు వంకర వేణుగోపాల సుగుణమ్మ బ్రహ్మానంద రెడ్డి సునీత ఆత్మకూరు నెల్లూరు జిల్లా భోజన కార్యక్రమాలు భక్త జనులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు పసుపు కుంకం బంగారు వెండి వగైరాలు మఠం కార్యాలయంలో సమర్పించినయెడల రసీదు పొందవచ్చును. 24వ తేదీన మంగళవారం ఉదయం నుండి సుప్రభాత సేవలు అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈశ్వరి మహాదేవి పవిత్రమైన మార్గ శిర బహుళ నవమి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినం అమ్మవారి ఆరాధనకు ప్రతి సంవత్సరం పుష్పాలంకరణ దాతలు శిల్ప శ్రీకాంత్ బెంగళూరు వాసులు హర్షకు సాముహిక కుంకుమార్చన శాంతి హొముమధ్యాహ్నం దీక్షలం కరణ ఉత్సవము ఉభయ దాతలు ఈశ్వరి మాత మహిళా సేవ సమితి చైర్పర్సన్ కమ్మ రి పార్వతమ్మ మరియు సమితి సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ కోలాటం మధ్యాహ్నం ద్వారక పూజ నైవేద్యము నీరాజనం తీర్థప్రసాద్వినియోగం అన్నదాన దాతలు మారం రెడ్డి రామనారాయణ రెడ్డి శ్రీమతి రమణమ్మ ఎర్రగ పల్లె కొమరోలు ప్రకాశం జిల్లా సాయంకాలం తులాభారం ఉభయ దాతలు కల్లూరి కేశవ ఆచారి శ్రీమతి వాణి పెనుగంచిప్రోలు ఎన్టీఆర్ జిల్లా రాత్రికి సహస్ర దీపార్చన సమర్పకులు , కలశపూజ దేవత అవాహనము సింహ వాహన గ్రామోత్సవము రాత్రికి ఉయ్యాల సేవ 25, బుధవారం మార్గ శిర బహుళ దశమి ఉదయం పాత కాల పూజ విధులు గుడి ఉత్సవం పుష్ప రథోత్సవం కోలాటం 26వ తేదీన గురువారం మార్గ శీర బహుళ ఏకాదశిపూర్వ మఠాధిపతులుపూజ్య శ్రీ వీర బ్రహ్మయ్య ఆచారి స్వాముల వారి ఆరాధన ఉదయం సుప్రభాత సేవలు అభిషేకం బిల్వదళార్చన గురుపూజ విధులు మధ్యాహ్నం ద్వారక పూజ నైవేద్యము, నీరాజనం తీర్థప్రసాద్వినియోగం రాత్రికి గ్రామోత్సవముభజన కార్యక్రమాలు 27వ తేదీన శుక్రవారం మార్గ శీర బహుళ ద్వాదశి మధ్యాహ్నం మహా ప్రసాద వినియోగం దివ్య మంగళహారతులు తీర్థ ప్రసాదం వినియోగం ఉంటాయి.

పివి రావు ఆశయాలను కొనసాగిస్తాం-మాలమహానాడు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక మాలమహానాడు కార్యాలయంలో మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పి.వి.రావు 19వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యర్రావారిపాళ్యం మాజీ జడ్పీటీసి బొమ్మల కుమార్ స్వామి విచ్చేసి పి.వి.రావు చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈసందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం అంబేద్కరిజాన్ని నిలబెట్టడానికి పరితపించిన యోధుడు ఐ.ఏ.ఎస్. ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకుని కులాల మధ్య పెరుగుతున్న అంతరాలను పారదోలడానికి కృషి చేశారన్నారు. ఎస్సీ లను విడదీసి ఏ.బి.సి.డి.లుగా వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు వరకు వెళ్లి దాన్ని కొట్టేయించి ఎస్సీ లందరూ ఐక్యంగానే ఉండాలని తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప ఉద్యమ నాయకుడు పి.వి.రావు అని కొనియాడారు.పి. వి. రావు 19వ వర్ధంతి సందర్భంగా ఆయనకు కన్నీటితో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్, కార్యదర్శి మద్దెల బాలగంగాధర్, మచ్చ రెడ్డయ్య, గౌడుగుచింత రాజేంద్రబాబు, అరిపెంట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను తీర్చిన సర్పంచ్ :సీపీఐ నేత వెంకటేష్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పీలేరు : కె.వి పల్లి మండలం తిమ్మాపురం గ్రామం నారమాకుల మిట్టలో త్రాగునీటి సమస్యతో ప్రజలు బాధపడుతుంటే గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి తెలుసుకొని తన భర్త రెడ్డప్ప నాయుడుతో కొత్త మోటర్లు ఏర్పాటుచేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించడంతో గ్రామంలోని ప్రజలు రెడ్డప్ప నాయుడును అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని మోటర్లు రిపేర్ అయితే వెంటనే బాగు చేసి ప్రజలకు నీటి సమస్య తీర్చితే వారు కృతజ్ఞతలు తెలియజేస్తారని ఫోన్లో పంచాయతీ కార్యదర్శి సునీతను అభినందించారు. గ్రామంలో పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని రోడ్లు, ప్రభుత్వం నుంచి అందించే అన్ని పథకాల గురించి వివరించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరారు. సర్పంచ్ లక్ష్మీదేవి రెడ్డప్ప మాట్లాడుతూ మన తిమ్మాపురం గ్రామంలో అర్హత ఉన్న అందరికీ ప్రభుత్వ పథకాల అందిస్తామని ఇల్లు లేని వారు సచివాలయానికి వచ్చి అప్లికేషన్ పెట్టుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు అందరూ చేసుకోవాలని వలస కూలీలుగా బయట ఎవరూ పోకూడదన్నారు.ఈ కార్యక్రమంలో టి వెంకటరమణ, టీ బేబీ, శంశర్ పల్లి, మున్నా, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా యువజన కన్వీనర్‌గా ఉదయ్ కుమార్

విశాలాంధ్ర- పీలేరు : అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా యువజన విభాగం కన్వీనర్ గా పీలేరు చెందిన ఉదయ్ కుమార్ ఎంపికయ్యారు. నెల్లూరులో ఆదివారం జరిగిన సంఘం రాష్ట్ర సర్వసభ సమావేశం లో ఈ మేరకు ఆయన ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గాండ్ల తెలుకుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహాయక సహకారాలు అందించిన గాండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు, అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండ పల్లె వెంకటరమణ, ఎం.వి.రమణలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా యల్లంపల్లి ప్రశాంత్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక మదనపల్లె బిజెపి పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,బిజెపి సీనియర్ నాయకులు కృష్ణయ్య వర్మ,పూల నాగరాజ, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వారు పూర్వ విద్యార్థులు కలయిక ఆదివారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగ ళూర్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ప్లేసెమెంట్ హెడ్ వేణు చౌదరి, పూర్వ విద్యార్థులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్అ డాక్టర్ సి యువరాజ్ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులు ఈ సమావేశానికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులకు ఎన్నో ఏళ్లుగా అండగా నిలుస్తున్నామని వారి తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తమ పై ఉన్న నమ్మకాని నిలబెట్టు కుంటున్నామన్నారు. తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ముఖ్యంగా అత్యుత్తమ మల్టీనేషనల్ కంపెనీలలో వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నారని, అంతేకాకుండా ఎంతో అత్యుత్తమ స్థానాలలో ఉన్నారని, వారికి ఒక సమావేశాన్ని ఏర్పాటు కొరకై ఈ సమావేశాన్ని బెంగళూరులో నిర్వహించారన్నారు. ఈ సమావేశంలో సుమారు 350 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. వారి జ్ఞాపకాలను నెమరువేసుకోవడానికి,వారి ఆల్మా మేటర్ ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను పునరుద్ధరించడానికి హృదయపూర్వక అవకా శాన్ని కల్పించామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి పదవికి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి : కాంగ్రెస్

నేడు బాబా సాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ నిర్వహిస్తాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పాలని, కేంద్ర క్యాబినెట్ నుంచి ఆయనను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య మాట్లాడుతూ, రాజ్యాంగంపై ప్రమాణం చేసి మంత్రి అయినప్పటికీ, పార్లమెంటులో డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్చరించడాన్ని కూడా సహించలేక పోవడం దారుణమని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేసి భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని బండి జకరయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా, గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన తోపులాటకు సంబంధించి భారత న్యాయ సంహిత లోని సెక్షన్ 117, 125, 131, 351(5) కింద రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించు కోవాలని డాక్టర్ అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను రాజ్యాంగంలోని ఆర్టికల్ 72 క్లాజ్ 2 ప్రకారం రాష్ట్రపతి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గాని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారి పై జరిగిన అవమానాన్ని ఖండించకపోవడం చాలా దారుణమని, రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లే అని జకరయ్య అన్నారు. ఇదే అంశం మీద డిసెంబరు 23, 2024 (సోమవారం) పిసిసి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు ఎన్డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో "బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్" కార్యక్రమాన్ని నిర్వహించి, జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు అందరూ ఉదయం 10 గంటలకు కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు రావాలని శ్రీమతి ఎన్ డి విజయ జ్యోతి జిల్లా అధ్యక్షులు సూచనల మేరకు బండి జకరయ్య పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మల్లెం విజయభాస్కర్, సిరాజుద్దీన్, గౌస్ పీర్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమీషన్ రాష్ట్ర కన్వీనర్‌గా మంజుల

విశాలాంధ్ర-గాలివీడు: అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమీషన్ ఏపీ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా ఎం. మంజులను నియమించినట్లుగా శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. గాలివీడు పీహెచ్సీలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న మంజులను అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమీషన్ అధ్యక్షుడు డాక్టర్ హెచ్ఎండీ ముజహీద్ ఉత్తర్వుల మేరకు ఆమెను ఎంపిక చేసినట్లు స్పష్టం చేశారు. ఈ ఎంపిక పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడే

విశాలాంధ్ర-రాయచోటి:ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 23న సోమవారం ఉదయం 10.00గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్న మయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

నందమూరి అభిమానులకూ ఆహ్వానం

విశాలాంధ్ర-పీలేరు :విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహా ఏర్పాటు కొరకు ఈ నెల 29 వ తేది, ఆదివారం సాయంత్రం పీలేరు పట్టణంలో అభిమానుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుంది.పీలేరులోని నందమూరి అభిమానులు అందరూ ఈ సమావేశానికి హాజరై తమ విలువైన సలహాలను సూచనలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.ఈ సమావేశంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీని కూడా ఎన్నుకోవడం జరుగుతుంది,మరిన్ని వివరాల కొరకు 90144 01144 నెంబర్ కూ సంప్రదించగలరని తెలిపారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలి

ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్

విశాలాంధ్ర -రాయచోటి: ప్రజల రవాణా అవసరాలు తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఆటో డ్రైవర్లకు తీవ్రంగా నష్టం కలుగజేసే జీవో నెంబర్ 21 31 న రద్దు చేయాలని ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ ఏఐటీయూసీ నాగేశ్వరరావు,డిమాండ్ చేశారు. ఆదివారం రాజంపేట పాత బస్టాండ్ ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సికిందర్. నాగేశ్వరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆందోళనలు చేపడుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్ల కటుంబాల ఓట్ల కోసం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం పనిచేస్తామని నమ్మబలికి ఎన్నికల అనంతరం ఆటో డ్రైవర్ల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఆటో డ్రైవర్లకు వాహణ మిత్ర పథకం కింద 15వేల రూపాయలు ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ఈయస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అర్హులైన ఆటో డ్రైవర్లకు మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే ఇళ్ళు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సురేష్. రమణ. శివ. పని. మనోహర్. కోటి. శ్రీనివాసులు. మనీ. తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ సారధి మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి పార్టీ కార్యకర్తలలో నాయకులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని దళిత నాయకులు దమ్ము రఘు కొనియాడారు.వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు వైసిపి నాయకులు దమ్ము రఘు అద్వర్యంలో ఉల్లగట్టుపోడు గ్రామపంచాయతీ పరిధిలోని దళితవాడలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి కార్యకర్తలు, నాయకులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలలో పాల్గొని విజయవంతం చేశారు.

త్రిబుల్ ఐటీలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి : ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త కీర్తి శేషులు శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకుని ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది విద్యార్థులు అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏవో రవికుమార్, డీన్ అకడమిక్ రమేష్, గణిత విభాగాధిపతి డాక్టర్ రుద్రరవి కుమార్, అధ్యాపకులు మునిరత్నం, గంగిరెడ్డి, డాక్టర్ రాము, భానుమూర్తి , సంధ్య, భార్గవి, అధికారులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాన్యం భూముల కథ కంచిక చేరినట్టేనా..దేవాదాయ శాఖ నిర్లక్ష్యం

విశాలాంధ్ర-రామసముద్రం :మాన్యం భూముల కథ కంచికి చేరినట్టేనా అని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు దేవాదాయ శాఖ నిర్లక్ష్యం అడుగడుగున కొట్టొచ్చినట్లు కనబడుతోందని మండిపడుతున్నారు అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయతీ ఉప్పునెల్లి గ్రామంలో ఆలయాల భూములు అన్యాక్రాంతం పై విశాలాంధ్ర వరుస కథనాలు వెలువరిస్తోంది. అయినా కానీ ఇంతవరకు రెవిన్యూ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. కూటమి ప్రభుత్వంఆలయ భూముల మాన్యాల ఆక్రమణలునిలవకపోవడంపై ఇప్పటికే ప్రజలు నానా రకాలుగా మాట్లాడుకోవడం బాధాకరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అన్యాక్రాంతం పై దృష్టి సారించాల్సి వుంది.

మదనపల్లి బిటి కళాశాలలో యూనివర్సిటీ పనులు ప్రారంభించాలి

బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లి బిటి కళాశాలలో అన్ని కోర్సులు ఏర్పాటు చేస్తూ యూనివర్సిటీ పనులు ప్రారంభించాలని బిఎస్పీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ తెలిపారు. ఆదివారం మదనపల్లి బిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిటి కళాశాలలో మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి లాంటి వ్యక్తులు చదివిన బిటి కళాశాల, రవీంద్రనాథ్ ఠాగూర్ సందర్శించి జాతీయ గీతాన్ని తర్జుమాకు వేదిక అయిన బిటి కళాశాల,1917 వ సంవత్సరంలో స్థాపించి నేటికి 107 సంవత్సరాల పూర్తి చేసుకున్న బిటి కళాశాల, మదనపల్లిలో అనేకమంది ప్రముఖులు చదివి నేడు పట్టణంలో విదేశాలలో డాక్టర్లుగా ఇంజనీర్లుగా రాజకీయ నాయకులుగా ఉన్నతమైనటువంటి స్థానాల్లో ఉన్న వారికి విద్యను అందించిన బిటి కళాశాల నేడు శిథిలావస్థకు చేరుకొని కోర్సులు లేక బిటి కళాశాలలో అడ్మిషన్లు జరగక కళాశాల మూతపడే పరిస్థితికి వచ్చిందని ఇది చాలా బాధాకరమని తెలియజేశారు. గత ప్రభుత్వంలో బహుజన్ సమాజ్ పార్టీతో పాటు కమ్యూనిస్టు పార్టీలు అనేక విద్యార్థి సంఘాలు చాలా రోజులు ఉద్యమాలు చేసి అప్పట్లో కొంతమంది కబ్జాకార్ల నుండి కళాశాలకు ఉన్నటువంటి వందల కోట్ల రూపాయల ఆస్తులను కాపాడి వాటిని ప్రభుత్వ పరం చేయాలని ఒక డిమాండ్ చేయడంతో చాలా నెలల అనంతరం గత ప్రభుత్వం బిటి కళాశాలను యూనివర్సిటీ చేస్తూ ఒక జీవో ని పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్నటువంటి నారా లోకేష్ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్రలో మదనపల్లికి విచ్చేసిన సందర్భంగా ప్రధానంగా నాలుగు హామీలను మదనపల్లికి ఇవ్వడం జరిగిందని, మదనపల్లెని జిల్లా చేస్తామని, బిటి కళాశాలను యూనివర్సిటీ చేస్తామని, మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని, హంద్రీనీవా కాలువను పూర్తి చేసి రైతులకు మదనపల్లి పట్టణ ప్రజలకు నీటి కొరతను తీరుస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ నాలుగు హామీలలో ఒకటి కూడా నెరవేర్చక పోగా మదనపల్లికి మంజూరైన ప్రభుత్వ మెడికల్ కళాశాలను సిఎం చంద్రబాబు నాయుడు తన సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టి మదనపల్లి ప్రజలకు అందాల్సిన నాణ్యమైన ఉచిత వైద్యాన్ని కూడా దూరం చేస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల నుండి డాక్టర్లు కాకుండా అడ్డుకుంటున్నాడు అన్నారు. వందల కోట్ల ఆస్తులు ఉన్న బిటి కళాశాలను కూడా అడ్మిషన్లు లేవని, నడపలేమని చెప్పి ప్రైవేట్ పరం చేసి వారి సామాజిక వర్గానికి కట్టబెట్టే కుట్ర జరుగుతుందా అనే అనుమానం మదనపల్లి ప్రజల్లో ఉందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం బిటి కళాశాలను ప్రభుత్వ జీవో ప్రకారం యూనివర్సిటీ స్థాయిని కల్పిస్తూ కొత్త కోర్సులు ఏర్పాటు చేయాలని అడ్మిషన్లు పెంచాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు సహదేవ రమణ శ్రీనాథ్ గంగాధర్ లక్ష్మీపతి సంధ్య శివ ప్రశాంత్ మహేష్ ప్రసాద్ పాల్గొన్నారు.